మీడియా పాయింట్లకు ఆర్థిక సాయం

వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 173 సోమవారం | 08 జనవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

డోర్నకల్ జంక్షన్
डोर्नकल जंक्शन
DORNAKAL

పట్టుబట్టాలికా..!

వివరాలు 2లో..

డోర్నకల్‌లో సమస్యల తిష్ట

ఎమ్మెల్యే రామచంద్రుడిపై కోటి ఆశలు

అభివృద్ధి పరుగులు పెట్టాలంటూ అభిలాష

రేపు తొలి మండల సర్వసభ్య సమావేశం

ముఖ్య అతిథిగా హాజరు కానున్న శాసన సభ్యుడు

గత పాలకుల నిరాదరణకు, నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోంది డోర్నకల్. బ్రిటీష్ కాలంనుంచే డోర్నకల్ రైల్వే స్టేషన్ ప్రజలకు సేవలు అందించినా అభివృద్ధిలో నేటికీ వెనుకబడే ఉందని చెప్పవచ్చు. ఎన్నో సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అందరి దృష్టిని ఆకర్షించే డోర్నకల్ నియోజకవర్గం ఆ తర్వాత అదే స్థాయిలో నిరాదరణకు గురవుతూ వస్తోంది. అయితే సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా ప్రజలతో విడదీయలేని బంధాన్ని ఏర్పాటు చేసుకున్న రెడ్యా న్యాయక్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవాలో కొట్టుకుపోయారు. దీంతో ఎంతో కాలంగా ఎమ్మెల్యే కావాలంటూ పట్టు వీడని విక్రమార్కుడిగా కృషి చేసిన డాక్టర్ జాటోత్ రాంచంద్ర నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే పీఠాన్ని అధిష్ఠించారు. అయన రేపు జరుగనున్న మండల సర్వసభ్య సమావేశానికి తొలిసారిగా హాజరు కానున్న నేపథ్యంలో ఆయనపై స్థానికులు కొండంత ఆశలు పెట్టుకున్నారు. పట్టుబట్టి అభివృద్ధికి బాటలు వేయాలని స్థానికులు కోరుతున్నారు. - వరంగల్ వాయిస్, డోర్నకల్

మాట నిలబెట్టుకున్నా..

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తల్లిదండ్రులను ఆదరించండి

వయోవృద్ధుల సంరక్షణపై అవగాహన అవసరం

పరకాల సీడీపీఓ భాగ్యలక్ష్మి

వయోవృద్ధుల సంక్షేమ సంఘం
8
లో..

కంప్యూటరీకరణ పక్కాగా జరగాలి

వరంగల్, హనుమకొండ కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్

పట్టుబట్టాలికా..!

డోర్నకల్‌లో సమస్యల తిష్ట

ఎమ్మెల్యే రామచంద్రుడిపై కోటి ఆశలు

అభివృద్ధి పరుగులు పెట్టాలంటూ అభిలాష

రేపు తొలి మండల సర్వసభ్య సమావేశం

ముఖ్య అతిథిగా హాజరు కానున్న శాసన సభ్యుడు

వరంగల్ వాయిస్, డోర్నకల్ : పండుగ పూట కూడా పాత మొగుడేనా అన్నట్లుగా మారింది డోర్నకల్ నియోజకవర్గం పరిస్థితి. 45 సంవత్సరాల రాజకీయ అనుభవం, ఆరు సార్లు ఓటమి ఎరుగని ఎమ్మెల్యేగా ఇక్కడ సేవలు అందించినా అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. దీంతో కొత్తగా ఎన్నికైన డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్ర నాయక్ పైనే స్థానికులు ఆశలు పెట్టుకున్నారు. అభివృద్ధికి పట్టుబట్టాలంటూ సూచిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మంగళవారం మొట్టమొదటిసారి డోర్నకల్ మండలం కేంద్రంలో ఆయన పర్యటించనున్నారు. తొలత మండల పరిషత్ కార్యాలయంలో జరుగనున్న డోర్నకల్ మండల సర్వసభ్య సమావేశఆనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మండల అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులు, సర్పంచులతో సమీక్షించనున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరుగనున్న సమీక్ష సమావేశంలో పాల్గొననున్నారు. దీంతో గత కొంత కాలంగా డోర్నకల్ మండలంలో అపరిష్కృతంగా ఉన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాన్ని 'వరంగల్ వాయిస్' చేసింది. గత రెండు దశాబ్దాలుగా డోర్నకల్ మండల ప్రజల వాంచలైన ఇంటర్, డిగ్రీ కాలేజీతో పాటు టెక్నికల్ ఎడ్యుకేషన్ కోసం పాలిటెక్నిక్, ఐటీఐ, పారా మెడికల్ కాలేజీ ఏర్పాటుపై దృష్టి సారించాల్సిన అవసరంపై దృష్టి సారించాలన్న కోరిక బలంగా వినిపిస్తుంది. ఇంతే కాకుండా మండలం నుంచి 11 కిలోమీటర్ దూరంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థినుల కోసం నిర్మించిన వసతి గృహం వినియోగంపై సమీక్ష జరగాల్సిన అవసరం ఉంది.

డబుల్ బెడ్రూం

డోర్నకల్ నియోజకవర్గం పరిధిలోని మన్నెగూడం సమీపంలోని కొత్త తండలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూంలు, చాపల తండా, గొల్లచర్ల, పట్టణంలోని టంకు తండా, వెన్నారం గ్రామాల్లో నిర్మించిన డబల్ బెడ్రూం గృహాలపై సమీక్షించి అర్హులైన లబ్ధిదారులకు డబల్ బెడ్రూంలో అందేలా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

అసంపూర్తిగా వెజ్ మార్కెట్.

గత పది సంవత్సరాలుగా మార్కెట్ లేక నియోజకవర్గ కేంద్రం వెక్కిరిస్తుంది. మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ నిర్మించాలని తలపెట్టినా గత నాలుగు సంవత్సరాలుగా ఆగుతూ సాగుతూనే ఉంది. పిల్లర్ల స్థాయికి చేరిన కట్టడం ముందుకు సాగడం ఆగిపోయింది. దీంతో చిరు వ్యాపారం నిర్వహించేవారు రోడ్డుకు ఇరువైపులనే కూరగాయలను విక్రయిస్తున్నారు. అయితే దుబ్బ, దూళితో కూడిన కూరగాయలను కొనుగోలు చేసి భుజించడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

నిరపయోగంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్..

6 జూన్ 2006 వ సంవత్సరంలో రూ.3.5 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు. సుమారు 16 సంవత్సరాలుగా పనులు ఆగుతూ సాగుతూనే ఉన్నాయి. దీంతో 27 ఎకరాల్లో నిర్మించి తలపెట్టిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పట్టణ ప్రజలకు ఏ మాత్రం ఉపయోగకరంగా లేకుండా మారింది. సమ్మర్ స్టోరేజ్ తో పాటు చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమి (సుమారు 54 ఎకరాలు) చదును చేసుకొని వినియోగంలోకి తీసుకువస్తేనే డోర్నకల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యలయాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి అందుతుందన్న ప్రచారం సాగుతోంది. దీనిపై ఎమ్మెల్యే దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బస్సు సౌకర్యం..

డోర్నకల్ మండల కేంద్రం నుంచి మానుకోట, ఖమ్మం జిల్లా కేంద్రాలకు తప్ప ఇతర ప్రాంతాలకు నేరుగా రవాణ సదుపాయం లేదు. గతంలో డోర్నకల్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు రైలు సదుపాయ ఉండేది. అయితే కరోనా ధాటితో ప్యాసింజర్ రైళ్లు అన్ని రద్దయ్యాయి. ఇల్లందు, కొత్తగూడెం, పుణ్యక్షేత్రం భద్రచాలం వరకు రైలులో ప్రయాణించే వారికి రైలు సర్వీసులు రద్దు కావడంతో నేడు చుక్కలు కనిపిస్తున్నాయి. ఇటీవల ఇల్లందు కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేశారు. అయితే ఖమ్మం, ఇల్లందు డిపో నుంచి భద్రచాలం వరకు బస్సు ఏర్పాటు చేయాలని డోర్నకల్ తో పాటు చుట్టు పక్క ప్రాంత ప్రజలు కోరుతున్నారు. నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ ను వినియోగంలోకి తీసుకువచ్చి ఇక్కడ నుంచి వరంగల్, నర్సంపేట, మరిపెడ, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా ఇక్కడి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.

తాగు నీరు బంద్..

డోర్నకల్ పట్టణంలో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉంది. మరిపెడ మండలం అబ్బాయిపాలెం నుంచి దాదాపు 50 కిల్లోమీటర్లు పయనించి భగీరథ నీరు పట్టణ ప్రజలకు చేరాలి. మధ్యలో పైప్ లైన్ పగుళ్లు, లీకులు ఏర్పడితే ఇక తాగునీటికి తంటాలు పడాల్సిందే. రెండు, మూడు రోజులు తాగునీటికి అంతరాయం ఏర్పాడుతుంది. ఒక్కో సారి వారం రోజులైనా చుక్క నీరు రాని పరిస్థితులు నెలకొంటున్నాయి. అసలే భగీరథ..నీటి ప్రవాహం ఎంత స్పీడో.. అధికారులు అంత స్లో.. గత ఎమ్మెల్యే ఎన్నోమార్లు అధికారులకు మెట్టికాయలు వేసిన సందర్భాలూ ఉన్నాయి. ఎమ్మెల్యే మారిపోయారే తప్ప వీరు మాత్రం మారలేదు.. తలాపున నీరు ఉన్న (మున్నేరు) తాగేందుకు నీరు అందటం లేదు.

వెంటిలేటర్‌పై హాస్పిటల్..

డోర్నకల్ మండల కేంద్రంలో 30 పడకల సీహెచ్సీ ఆసుపత్రి ఉంది. ఇక్కడ నలుగురు డాక్టర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే ద్యూటీ చేస్తున్నారు. ఓ డాక్టర్ పీజీ చదువులపై వెళ్లగా మారో డాక్టర్ వర్క ఆర్డర్ పై కొత్తగూడెం వెళ్లిపోయారు. అంటే పోస్ట్ ఫిల్.. డాక్టర్స్ ఆన్ డిప్యూటేషన్..అన్న చందంగా మారింది. కాగా ఇటివలి కాలంలో యాక్సిడెంట్, ఎమర్జెన్సీ కేసులు ఎక్కవగా వస్తున్నా హాస్పిటల్ లో ఎక్స్ రే యూనిట్, విద్యుత్, ఆపరేషన్ థియేటర్, ఆక్సిజన్, మందులు అందక రోగులను మానుకోటకు తరలిస్తున్నారు. సరైన సమయంలో వైద్యం అందక ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్న సంఘటలనలూ ఉన్నాయి. పేరుకే ప్రజా వైద్య శాల.. కాని పనితీరు అంతంత మాత్రంగానే ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ ఈ ఆసుపత్రి వైద్యసదుపాయలపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. ఓపీ నిర్వహించి అవసరమైన స్కాన్స్, డ్రగ్స్ తోపాటు ఆపరేషన్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. పై సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ గట్టిపట్టు పట్టాలని స్థానికులు బలంగా ఖోరుతున్నారు. తొలి మండల సమావేశంలోనే తన సత్తా చాటాలని కోరుతున్నారు.

మాట నిలబెట్టుకున్నా.. : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

వరంగల్ వాయిస్, తొర్రూరు : ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రకటించారు. యువతకు, మహిళలకు ఉపాధి మరియు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా హనుమాండ్ల లక్ష్మమ్మ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు సోమవారం హనుమాండ్ల రాజేందర్ రెడ్డి-ఝాన్సీ రెడ్డి దంపతులు, హనుమాండ్ల రాజా రామ్మోహన్ రెడ్డి-యశస్విని రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత తమలోని స్కిల్స్ డెవలప్ చేసుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్యతోపాటు మరి కొంతమంది ముఖ్యులు పాల్గొన్నారు.

కరోనా జే-1పై అవగాహన సదస్సు

క రో నా J1 పై అ వ గా హ న

వరంగల్ వాయిస్, నడికూడ : మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున కరోనా జే-1 పై విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ చాప కింద నీరు లాగా కరోనా జే-1 విజృంభిస్తుందని, ఈ వేరియంట్ కేరళ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కనుక్కోవడం జరిగిందన్నారు. దీర్ఘ కాలిక జబ్బులు ఉన్నవారు ఈ కరోనా జే-1తో జాగ్రత్తగా ఉండాలన్నారు. చలికాలంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కరోనాకు ఏ విధంగానైతే జాగ్రత్తలు తీసుకున్నారో అదేవిధంగా మాస్కులు ధరించాలని, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, శానిటైజర్ ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, బాపురావు, అంగన్వాడీ టీచర్స్ భీముడు లక్ష్మీ, నందిపాటి సంధ్య, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

శవపేటికలను కాలనీ నుంచి తరలించండి

వరంగల్ వాయిస్, పరకాల : స్థానిక పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులోని ఇండ్ల మధ్యలో శవ పేటికలను నిల్వ చేస్తున్నారు. దీంతో వాటిని అక్కడి నుంచి తొలగించాలని స్థానికులు సోమవారం పరకాల పట్టణం కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ పరకాల పట్టణంలో లయన్స్ క్లబ్ ద్వారా పనిచేసే శ్మశాన కైలాస రథం నడిపే డ్రైవర్ గా పనిచేసే అమ్మాయి గత నెల రోజుల కిందట ఇల్లు నిర్మించుకోవడం జరిగింది. దానికి పర్మిషన్ కూడా లేదని, శవ పేటికలను ఆ ఇంటిలో నిలువ చేయడం జరుగుతోంది. దీంతో ఆ కాలనీలో "దుర్గంధంతో"ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఏకెల్లీ కుమారస్వామి, మడికొండ రవీందర్, మడికొండ జయరాజ్, బొచ్చు అశోక్, ఒంటెరు ప్రభాకర్, మడికొండ చంగల్, బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు సదానందం, బొచ్చు రవి, ఒంటేరు మంజుల లక్ష్మణ్, జీవన్ రాజయ్య, మడికొండ సుధాకర్, లంకదాసరి భాస్కర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

వరంగల్ వాయిస్, శాయంపేట : శాయంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి చిందం రవి తండ్రి వైకుంఠం ప్రథమ వర్ధంతి ఆదివారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, సర్పంచ్ ఆబ్బు ప్రకాష్ రెడ్డి నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్లా చక్రపాణి, మారపల్లి గట్టయ్య, మారెపల్లి రాజేందర్, మారేపల్లి రవీందర్, భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల రైపాల్ ఉన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం చేస్తా

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

ఎవరూ బాధపడొద్దు, అధైర్య పడొద్దు

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

వరంగల్ వాయిస్, పరకాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమం ప్రజల నుంచి వ్యక్తమైన అనేక సందేహాలకు ఎలాంటి సమాధానమివ్వకుండానే ముగిసిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణను సాధించుకొని గత పదేళ్లు అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని, రాజకీయాలలో గెలుపోటములు సహజమని తెలిపారు. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూస్తామని పేర్కొన్నారు. పరకాల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దని కోరారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. పదవీలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖాలలో తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడమే ప్రథమ కర్తవ్యమని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులను కార్యకర్తలను సర్పంచులుగా, ఎంపీటీసీలుగా గెలిపించుకునేలా కార్యచరణ రూపొందించుకొని ముందుకు వెళదామన్నారు. ప్రతి నిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతానని, త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కొనసాగించాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో లబ్దిపొందిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన దళిత బంధు సాధన సమితి సభ్యులు

వరంగల్ వాయిస్, మల్హర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా దళిత బంధు సాధన సమితి సభ్యులు సోమవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్, హరీష్ రావులను కలిసి దళిత బంధు సాధన కోసం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా దళిత బంధు లబ్దిదారుల ఎంపిక జరిగిందని, అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో నిధుల విడుదల జరగలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల విడుదలలో జాప్యం చేస్తుంది. కాబట్టి, దళిత బంధు నిధుల విడుదల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధుల విడుదల కోసం కృషి చేయాలని ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులను కలిసి వినతి పత్రం అందజేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు రామిల్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి నౌల్ల సంపత్ మహారాజ్, ఉపాధ్యక్షులు మంతెన సమ్మయ్య, డివిజన్ నాయకులు పులిగంటి రామన్న, సోషల్ మీడియా ఇంఛార్జి మంత్రి రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

పుట్టిన రోజున మొక్క నాటిన గుర్రం నాగరాజు

వరంగల్ వాయిస్, జనగామ : పట్టణంలోని వీవర్స్ కాలనీలో గుర్రం నాగరాజు పుట్టినరోజు సందర్భంగా కాలనీలోని యువత, అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు మొక్కలు నాటి ఘనంగా గుర్రం నాగరాజు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనగామ బర్డే ట్రీ అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా మొక్కలను నాటి పెంచి పోషించి చెట్లు కాపాడుకుంటూ వాటి ఫలాలు పొందాలన్నారు. యువత మొక్కలను నాటి, పోషించి, పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న గుర్రం నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో కాముని వేణు, కాముని మహేందర్, గుర్రం ఉపేందర్, బిట్ల శంకర్, గుర్రం వేణు, నల్ల వంశీ, బింగి నరసింహులు, కందగట్ల సోమయ్య, బిట్ల శంకర్, కుడికాల సత్యనారాయణ, అశోక్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ఎంపీ టికెట్ కురాకుల భారతికే కేటాయించాలి

ఏంఏవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బుట్టి రంజిత్

వరంగల్ వాయిస్, హనుమకొండ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ టికెట్ ను రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కురాకుల భారతికే కేటాయించాలని ఏంఏవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బుట్టి రంజిత్ కుమార్ అన్నారు. హనుమకొండలో ఏంఏవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బుట్టి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గంలో గత 30ఏళ్ల నుంచి ఇంతవరకు మహిళలకు టికెట్ కేటాయించలేదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సమాజ సేవే లక్ష్యంగా నిర్విరామంగా కృషి చేస్తున్న దళిత, మహిళా, మాజీ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కురాకుల భారతికే కేటాయించాలని ఆయన కోరారు. నిరుపేద కుటుంబంలో పుట్టి, ఉన్నత విద్యను అభ్యసించి, క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయి ఉద్యోగం చేసి ఇంకా మూడేళ్ల పదవీకాలం ఉన్న కూడా ప్రజా సేవ కోసం ముందస్తు పదవీ విరమణ ప్రకటించి ప్రజా సేవకే అంకితమైన కురాకుల భారతి కే కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఏవైఎస్ గౌరవ సలహాదారులు కామాద్రి కనకయ్య, గౌరవ అధ్యక్షుడు కుంచం సాయిలు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, నాయకులు సునీల్ కుమార్, రషీద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహన సేవలో శ్రీ వేణుగోపాల స్వామి

నగర పురవీధులలో ఊరేగింపు

వరంగల్ వాయిస్, వరంగల్ : వరంగల్ నగరంలోని ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ఏకాదశి సందర్భంగా వేణుగోపాల స్వామివారికి గరుడ వాహన సేవ నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతి ఇస్తూ స్వామివారికి స్వాగతం పలికారు. వేణుగోపాల స్వామికి కార్తీకమాస తో పాటు ధనుర్మాసంలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తామని, ప్రత్యేకంగా ఏకాదశి నాడు స్వామికి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో విశేష సేవలు చేస్తామని బ్రహ్మోత్సవ కమిటీ అధ్యక్షుడు ఇరుకుల్ల రమేష్ తెలిపారు. భక్తుల దర్శనార్థం గరుడ వాహన సేవను పురవీధుల్లో ఊరేగించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేస్తామని, స్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరి అందరూ సుఖసంతోషాలతో ఉంటారని ఆలయ అర్చకులు రామా చార్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటకృష్ణ, తోట నవీన్కుమార్, బెజుగం రజినీకాంత్, దివ్వెల శ్రీనివాస్, దివ్వెల నాగరాజు, పాలరాపు పనేష్, నీలా రాజన్న, ఆకుల సర్వేశ్వర్ రావు, గన్ను సతీష్, బోనగిరి రాజు, అయిత నరేష్,కృష్ణకాంత్ నగబోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ సాధ్యం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ వాయిస్, పరకాల : కరాటే ఆత్మస్థైర్యానికి, మనోధైర్యానికి, ఆరోగ్యంగా జీవించడానికి ఉపయోగపడుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. క్రియేటివ్ కరాటే వారి ఆధ్వర్యంలో 32వ ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ -2024 పోటీలను పరకాల పట్టణంలోని ఇండోర్ గ్రౌండ్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. పోటీల్లో కరాటే క్రీడాకారులు పాల్గొని నైపుణ్యతను ప్రదర్శించారు. ఈ పోటీలు నిర్వహిస్తున్న క్రియేటివ్ కరాటే ఫౌండర్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆత్మైస్థైర్యంతో తమను తాము కాపాడుకోవడానికి కరాటే నేర్చుకోవాలని అన్నారు. జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలకు పరకాల వేదిక కావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ప్రతి పాఠశాలలో ఈ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఆదిశగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

కోతుల స్వైర విహారం

వరంగల్ వాయిస్, వరంగల్ : నగరంలోని 40వ డివిజన్ లో విచ్చలవిడిగా కోతులు స్వైర విహారం చేస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉర్సు దర్గాలో మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రాజమండ్రికి సంబంధించిన కోతులు పట్టుక వెళ్లే సిబ్బంది 65కోతులను పట్టి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. కోతులు ఇండ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను, వస్తువులను చిందరవందర చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. కోతుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కార్పొరేటర్ మరపల్ల రవి కోరారు. ఈ కార్యక్రమంలో జవాన్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

నూతన సర్పంచిగా యాద రాములు

వరంగల్ వాయిస్, రఘునాథపల్లి : రఘునాథపల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచిగా ఉపసర్పంచ్ యాద రాములు సోమవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. సర్పంచి పోకల శివకుమార్ ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. గ్రామ కార్యదర్శి కవిత సర్పంచ్ గా రాములకు పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకు నిరంతరం ముందుంటానని పేర్కొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

వరంగల్ వాయిస్, వరంగల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్న వారిలో అర్హులైన వారందరికీ త్వరితగతిన సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఇలాంటి ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి అన్ని కుటుంబాలకు సంబంధించిన వివరాలను సేకరించినప్పటికీ తగిన విధంగా వారికి సంక్షేమ పథకాలను అందించడంలో ముఖ్యంగా పేదలకు రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణం మొదలైన సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైనందుననే ప్రజలు మార్పును కోరుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలను, ఎన్నికల మేనిఫెస్టోను విశ్వసించే ప్రజలు అధికారాన్ని అప్పగించారన్నారు. అభయహస్తం గ్యారెంటీలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, చేయూత పథకాల అమలు కోసం గత నెల28 నుంచి ఈనెల 6 వరకు నిర్వహించబడిన ప్రజాపాలన కార్యక్రమాలలో 1,25,84,383 మంది దరఖాస్తులను పెట్టుకున్నారన్నారు. వాటిని ఈనెల 17 వరకు డేటా ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశించిందని, ఆ తర్వాత ఏమాత్రం కాలయాపన చేయకుండా స్వీకరించిన దరఖాస్తులన్నిటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి అర్హత కలిగిన నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలన్నారు. 100రోజులలో వీటన్నింటిని అమలు చేస్తామని చేసిన వాగ్దానాన్ని నిలుపుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని వెంకట్రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్ వాయిస్, రఘునాథపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు మరింత ఆర్థికంగా ఎదిగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరూ ప్రగతిలో రాణించాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజు అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండలం మండలి గూడెం గ్రామంలో ముదిరాజు మహిళలకు ముద్ర బ్యాంకు లోన్ పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు కావలసిన రుణాలను అందిస్తూ వారికి ఉపాధిని కల్పిస్తున్న బ్యాంకు సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో మహిళలకు లబ్ది జరిగే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహిళలకు కమిటీ హాల్ మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉత్తర ఉమారాణి సత్యనారాయణ, మాచర్ల భిక్షపతి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మారుజోడు రాంబాబు, వై కుమార్ గౌడ్, మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, తీగల కరుణాకర్, రవి, సునీత, బీరు మధు, గూడ కిరణ్, మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, వడ్లకొండ శివప్రసాద్, బంధ కుమార్, శ్రవణ్ కుమార్, సంఘం నాయకులు కట్ల సదానందం, ముదిరాజ్ కళాకారులు కృష్ణ బృందం, బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాధిత కటుంబానికి చేయూత

వరంగల్ వాయిస్, రఘునాథ్ పల్లి : మండలంలోని ఫొటోగ్రాఫర్ రాసమల్ల యాక స్వామి మృతిచెందడంతో వారి కుటుంబానికి సోమవారం రఘునాథ్ పల్లి మండల ఫొటోగ్రాఫర్స్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేసి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు కొన్ని సతీష్, రఘునాథ్ పల్లి మండల అధ్యక్షుడు ముప్పిడి సాంబ, కుటుంబ భరోసా ఇంచార్జి కొయ్యాడ రాజు, సలహాదారుడు మణిరాజ్, వంగపల్లి సోమరాజ్, రచ్చ సతీష్, చొప్పరి రాజు, పిట్టల మహేష్, చెవ్వ ఉపేందర్, కాగితాల మంజు, మడికంటి రమేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చల్లా పరామర్శ

వరంగల్ వాయిస్, శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి మామ వైద్యుల వీరారెడ్డి ఇటీవల మృతి చెందగా ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వీరారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వీరారెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

కేయూ ఏబీవీపీ నూతన కమిటీ నియామకం

వరంగల్ వాయిస్, కేయూ : కాకతీయ యూనివర్సిటీలోని న్యూ పీజీ బాయ్స్ హాస్టల్ లో ఏబీవీపీ కాకతీయ యూనివర్సిటీ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి హాజరు కాగా, అతిథులుగా ఏబీవీపీ వరంగల్ విభాగ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్, జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ అని తెలిపారు. యూనివర్సిటీ క్యాంపస్ కేంద్రాలుగా, కళాశాల క్యాంపస్ కేంద్రాలుగా విద్యార్థులను జాతీయవాదులుగా తయారు చేస్తూ అనేక విద్యార్థి ఉద్యమాలను సామాజిక ఉద్యమాలను నడిపి విజయతీరాలను ముద్దాడిందన్నారు. దేశ వ్యతిరేక శక్తులను వామపక్ష తీవ్రవాద భావజాలికులను విద్యా కేంద్రాల నుంచి తరిమే క్రమంలో అనేకమంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలు అసువులు బాసిన దేశ రక్షణే పరమావధిగా నిత్య నూతనంగా సాగుతూ విద్యార్థులను పౌరులను సైనికుల వలే తయారు చేయడంలో సఫలీకృతం అవుతుందన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్ నిర్మాణం సాధ్యమవుతుందని, దానిని ఆచరణలో పెడుతున్న జాతీయవాద విద్యార్థి సంఘం భారతీయ విద్యార్థి పరిషత్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులందరూ జాతీయ జెండా కోసం ప్రాణాలు అర్పించిన సామాజి జగనన్న స్ఫూర్తితో యూనివర్సిటీని జాతీయవాదులకు అడ్డగా మార్చాలని, దేశ వ్యతిరేక భావాజాలాన్ని తుడిచిపెట్టాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ నూతన కమిటీని జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు, వరంగల్ విభాగ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జి నిమ్మల రాజేష్, రాష్ట్ర నాయకులు అంబాల కిరణ్, చెట్ల సతీష్, పైండ్ల అమర్, గట్టు ప్రశాంత్ సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీకి ప్రెసిడెంట్ గా కొక్కుల ప్రశాంత్, సెక్రెటరీగా బొండ్ల శ్రావణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్స్ గా లక్ష్మణ్, అశోక్, నవీన్, చరణ్, రాజు, లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీస్ గా రాజు, అజయ్, రఘు, సాయి, ప్రకాష్, యశ్వంత్, శివ ఎన్నికయ్యారు.

ఐనవోలు ఎస్ఐ సస్పెన్షన్

వరంగల్ వాయిస్, వరంగల్ : గంజాయి కేసులో ఎన్డీపీఎస్ గైడ్ లైన్స్ అనుసరించి దర్యాప్తు చేపట్టకుండా విధుల్లో అలసత్వం ప్రదర్శించినందుకు ఐనవోలు ఎస్ఐ వి.నవీన్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ప్రస్తుతం వీఆర్ లో ఉన్న జి.అనిల్ కుమార్ ను ఐనవోలు నూతన ఎసఐ నియమిస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ ఐపీఎస్

వరంగల్ వాయిస్, హనుమకొండ : శిక్షణ నిమిత్తం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వచ్చిన నూతన ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సోమవారం కలుసుకోని పూల మొక్కను అందజేశారు. ఆరు నెలల కాలం వివిధ హెూదాల్లో పోలీస్ విభాగంలో పనిచేసేందుకు గాను వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు నియమించబడిన ట్రైనీ ఐపీఎస్ శుభంనాగ్ మహారాష్ట్రకు చెందిన వ్యక్తి కాగా, ఐఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించాలనే లక్ష్యంతో 2022సంవత్సరంలో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత వరంగల్ కమిషనరేట్ పోలీసుల తీరుతో పాటు ఇక్కడి ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ట్రైనీ ఐపీఎస్‌కు వివరించారు.

వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి సన్మానం

వరంగల్ వాయిస్, కేయూ : కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ సమ్మయ్య ఫార్మర్ ప్రిన్సిపాల్ అండ్ హెడ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్, అంబేద్కర్ సెంటర్ డైరెక్టర్ సోమవారం వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సమ్మయ్య మాట్లాడుతూ దామోదర్ రాజనర్సింహా నిత్యం అంబేద్కర్ ఆశయ సాధనకు, భారత రాజ్యాంగ పరిరక్షణకు, సమీకరించు, బోధించు, పోరాడు అనే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫిలాసఫీని, ముందుకు తీసుకెళుతున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఇలాంటి గొప్ప వ్యక్తిని సన్మానించినందుకు ఎంతో గర్వకారణం ఉందని ప్రొఫెసర్ సమ్మయ్య తెలిపారు. ఈ సన్మానంలో డాక్టర్ మనీష్, దేవరశెట్టి రజిత, తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ గెస్ట్ ఫ్యాకల్టీ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లెక్చరర్ పాల్గొన్నారు.

అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

నాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్న వైనం

ఎస్వీఎస్ పాఠశాల విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సంబరాలు

వరంగల్ వాయిస్, వరంగల్ : 25ఏళ్లు ఒకే పాఠశాలలో.. ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్న అద్భుత సన్నివేశం వరంగల్ నగరంలోని ఖమ్మం ప్రధాన రహదారి ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం చోటుచేసుకుంది. 1998-99 సంవత్సరంలో నూతన విద్యా నిలయంలో పదో తరగతి చదువుకున్న బ్యాచ్ ఒకే చోట కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 25ఏళ్ల తర్వాత ఎవరెవరూ ఎక్కడెక్కడ ఉన్నారు. ఏం చేస్తున్నారు.. వాళ్ళ కుటుంబ నేపథ్యం, వారి ఉద్యోగాలు, వ్యాపారాలు మొదలైన విషయాలపై పూర్వ విద్యార్థులు తమ వివరాలను అనుభవాలను పంచుకున్నారు. తామంతా ఇక్కడికి రావడం అప్పుడు చదువుకున్న స్నేహితులతో కలిసి తమ అనుభవాలను, అభిప్రాయాలను వెల్లడించడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఇలాగే పూర్వ విద్యార్థులు కలుసుకొని ఆనందాన్ని పంచుకోవాలని తీర్మానించుకున్నారు. కష్ట సుఖాలలో ఒకరికొకరు అండగా నిలుస్తూ ముందుకు సాగాలని అనుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి సహ పంక్తి భోజనం చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనీష్, నజీర్, శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, కిరణ్, రాణి, శ్రీలత, శిరీష, జ్యోతి, సుభాషిని, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నాయిని ప్రత్యేక పూజలు

వరంగల్ వాయిస్, హనుమకొండ: బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (ప్రజా భవన్)లో సోమవారం తెల్లవారుజామున వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని "ప్రజా భవన్" గా పేరు మార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమా రెడ్డి, కూతురు నాయిని గోదారెడ్డి, అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

నాయినిని కలిసిన గోర్ బంజార సంఘం..

వరంగల్ వాయిస్, హనుమకొండ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి గోర్ బంజార సేవాలాల్ సంక్షేమ సంఘం తరపున సోమవారం కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపడంతో పాటు మొక్కను అందించి శాలువాతో సత్కరించారు. ఈ సంధర్భంగా బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘానికి తన పూర్తి సహాయ సహకారాలు, తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బాలాజీ బాదావత్, ప్రధాన కార్యదర్శి సునావత్ రవీందర్, ఉపాధ్యక్షుడు బానోతు బాలు నాయక్, సహాయ కార్యదర్శి గుగులోతు వినేష్, సభ్యులు తేజా వత్ ఫణి కుమార్, బానోత్ భాస్కర్ భూక్యా సిద్దు, బాదావ త్ ప్రదీప్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

వరంగల్ వాయిస్, శాయంపేట : అయోధ్య రామ మందిరం తీర్థ ట్రస్ట్ వారి ఆదేశాల మేరకు శ్రీ రామదాసు భజన మండలి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మందాడి రాజు, శ్రీ రామదాసు భజన మండలి శాయంపేట మండల కార్యదర్శి తడుక సదానందం ఆధ్వర్యంలో సోమవారం పూజ అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంజీవ ఆంజనేయా స్వామి ఆలయం పూజారి రాజు చే పూజా కార్యక్రమం చేసి ఆలయం నుంచి శ్రీరామా ఆంజనేయ భజన మండలి పత్తిపాక భక్తులు ఉదయం నుంచి వాడ వాడ లో భక్తి గీతాలు ఆలపిస్తూ, అయోధ్య రామ మందిరం ట్రస్టు ద్వారా 500మంది వేద పండితులచే పూజించిన అక్షింతలను ఊరేగింపుగా గడప గడపకు నగర సంకీర్తన చేస్తూ వితరణ చేశారు. భజన మండలి భక్తులు మాందాడి రాజు, తడక సదానందం గౌడ్, కునురు రాజు, నాముతాబాజి శ్రీధర్, తడక రవి, కుసుమ రమేష్, గజ్జి మహేందర్, వైద్యుల ప్రభాకర్ రెడ్డి, పింగిళి సాంబరెడ్డి, అంబాల మల్లయ్య, వైద్యుల రాంరెడ్డి రెడ్డి, తుడుం కుమారస్వామి, నాలికె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల రిలే నిరాహార దీక్ష

SCRAP NPS
RESTORE OPS

వరంగల్ వాయిస్, కాజీపేట : కాజీపేట రైల్వే స్టేషన్ ఎదురుగా సౌత్ సెంట్రల్ రైల్వేఎంప్లాయిస్ సంఘ్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ల ఆధ్వర్యంలో నూతన పెన్షన్ విధానం వద్దు పాత పెన్షన్ విధానం ముద్దు అని పాత పెన్షన్ అమలు కోసం నిర్వహించిన రిలే నిరాహారదీక్షలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి పాల్గొని దీక్షకు మద్దతు పలికి సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా రైల్వే సోదరులు చేస్తున్న నిరాహార దీక్షను ఉద్దేశించి స్థానిక కార్పొరేటర్లు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాతపెన్షన్ విధానం అమలుపరిచే విధంగా లోక్ సభ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతుందని, అలాగే నేషనల్ మేనిఫెస్టో కమిటీకి స్థానిక ఎమ్మెల్యే ద్వారా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా, మేనిఫెస్టోలో పెట్టే విధంగా కృషి చేస్తామని తెలియజేసి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే కార్మికులు, కాజీపేట ఆల్ బ్రాంచ్ చైర్మన్లు, సెక్రెటరీలు, డైరెక్టర్లు, కమిటీ మెంబర్లు, ఉద్యోగస్తులు, తదితరులు పాల్గొన్నారు

సీఐని కలిసిన కాంగ్రెస్ యూత్ నాయకులు

వరంగల్ వాయిస్, కాశిబుగ్గ : వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ పవన్ కుమార్ ను సోమవారం కాంగ్రెస్ యూత్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ 19వ డివిజన్ కాంగ్రెస్ యూత్ నాయకులు సిలివేరు రాజు, రాకేష్ రెడ్డి, అజార్, రాజేష్ ఉన్నారు.

జాయింట్ లేబర్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం

వరంగల్ వాయిస్, హనుమకొండ : జిల్లా జాయింట్ లేబర్ కమిషనర్ (జేసీఎల్)సునీత ను వెంటనే సస్పెండ్ చేయాలని, భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్ టీయూ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం అన్నారు. నేడు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ధర్మసాగర్ పంప్ హౌస్ ఫేస్ త్రీలో తొలగించిన 13మంది కార్మికులతో హనుమకొండ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యం మాట్లాడుతూ కార్మికులపై పని భారం తగ్గించాలని, నిబంధనల మేరకు కొత్తవారిని నియమించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, పనిగంటలు తగ్గించాలని కోరుతూ జాయింట్ లేబర్ కమిషనర్ సునీతకు కంప్లైంట్ ఇచ్చామని అన్నారు. కంప్లైంట్ స్వీకరించిన సునీత మెగా కంపెనీ అధికారులతో కుమ్మక్కై కాలయాపన కోసం తమ కింది అధికారుల వద్ద జాయింట్ మీటింగ్ పెట్టడం చట్ట విరుద్ధమన్నారు. ఒకవైపు కార్మికులతో చర్చలు జరుగుతుండగానే కార్మికులను వరుస పెట్టి అక్రమ ట్రాన్స్ ఫర్లు, అక్రమ తొలగింపులు మెగా కంపెనీ చేస్తుంటే జేసీఎల్ సునీత మెగా కంపెనీకి వత్తాసు పలకడం జరిగిందన్నారు. దీంతో 13మంది కార్మిక కుటుంబాలు గత ఎనిమిది నెలల నుంచి రోడ్డున పడి అనేక అవస్థలు పడుతుంటే కనీసం జేసీఎల్ స్పందించలేదని ఆరోపించారు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకొని జేసీఎల్ పై చర్యలు తీసుకోవాలని సూర్యం డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60ప్రకారం వేతనాలు ఇస్తూ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్ల వల్ల దేశంలో కార్మిక వర్గం శ్రమ దోపిడికి గురవుతున్నారని, దానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని సూర్యం పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రగతిశీల లిఫ్ట్ ఇరిగేషన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ మెగా కంపెనీ కార్మికులను అక్రమంగా తొలగిస్తుంటే చొక్కా రావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు మెగా కంపెనీ తొత్తులుగా మారారని ఆరోపించారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటున్న ఇరిగేషన్ అధికారులు, ఆ ప్రజల సమస్యలు కాకుండా బడా కంపెనీ ఆదేశాలను పాటిస్తూ 13 మంది కార్మిక కుటుంబాలకు అన్యాయం జరుగుతుంటే దొంగ నిద్ర నటించారని అన్నారు. ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గంట శ్రీను, కుమారస్వామి, సాంబయ్య, కొలిపాక శ్రీను, చంటి, శ్రీధర్, రమేష్ తో పాటు చిర్ర సూరి, బి నరసింహారావులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పరిశీలన చేసి, కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

వరంగల్ వాయిస్, వరంగల్ : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతి చేతుల మీదుగా టీపీటీఎఫ్ నూతన డైరీ, కాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ టీపీటీఎఫ్ క్రమ శిక్షణ గల సంఘమని, విద్యార్థులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని, విద్యార్థులలో సామర్థ్యాలు పెంపొందించాలని, విద్యార్థుల డ్రాపౌట్ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమానికి టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు మైస శ్రీనివాస్, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి హాజరై ప్రసంగించారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కు గొప్ప చరిత్ర ఉన్నదని, గత ఫెడరేషన్ ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర ఆధారంగా ఈ సంవత్సరం కూడా టీపీటీఎఫ్ ఉద్యమ కార్యాచరణ మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల బాధ్యులు, ముఖ్య కార్యకర్తలు బాగా పనిచేసి మన సంఘం ఆశయాలను కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల పరిరక్షణతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి, యూ.అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకట్, జి.రాజేష్, జి.వెంకటేశ్వర రావు, ఉమ్మడి జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బిమళ్ల సారయ్య, ఉమేశ్, చక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జీటీఏ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

వరంగల్ వాయిస్, వరంగల్ : జీటీఏ 2021-2023 సంవత్సరానికి గాను ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గం పూర్తిగా రద్దు చేసి ఈనెల 6న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మౌలా-అలీలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని అన్ని జిల్లాల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర సంఘం ఎన్నికల అధికారిగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు హైదరాబాద్ జిల్లా చెన్నూరి వెంకట విక్రమాదిత్య వ్యవహరించారు. 2024-2026 సంవత్సరాలకు గాను రాష్ట్ర అధ్యక్షుడిగా కాసం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మేరోజు బ్రహ్మచారి, రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా విశ్వనాథం గుప్తా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీ తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అద్దంకి బుచ్చి రాములు, రాష్ట్ర కోశాధికారిగా సపావట్ నర్సింహా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సక్రునాయక్ లను ఎన్నుకున్నారు.

మల్లన్న బోనాలను సందర్శించిన ఎంపీపీ

వరంగల్ వాయిస్, కాటారం: అత్యంత పవిత్రమైన మల్లన్న బోనాలకు భక్తులు పోటెత్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మద్రిపల్లి బోనాలలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మహేశ్ రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాడి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు సందర్శించారు.

జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరులో అవకతవకలు

విచారణ చేయాలని కలెక్టర్‌కు వినతి

వరంగల్ వాయిస్ , మహబూబాబాద్ : జిల్లా కలెక్టర్, మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ అద్వైత్ కుమార్ సింగ్ కు మహబూబాబాద్ పట్టణం, మండలం, జిల్లాలో జర్నలిస్ట్ లు సోమవారం కలిసి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరులో అవకతవలు జరిగాయని, వెంటనే విచారణ చేయాలని వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ ల కోసం ప్రతీ సంవత్సరం లాగే 2022-2024 నోటిఫికేషన్ జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో మన మహబూబాబాద్ జిల్లాలో మాత్రమే 239 జీవో ప్రకారం అక్రిడేషన్ కార్డు జారీకి ముందు అక్రిడేషన్ వెనుక భాగంలోని నిబంధనలు ఐదులో ప్రతి మూడు నెలలకు ఒకసారి అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం లేదన్నారు. నోటిఫికేషన్ 239 జీవో ప్రకారం 2022-2024 సంవత్సర కాలానికి ఒక మీడియా సంస్థలో పనిచేసి మరో మీడియా సంస్థలో అక్రిడేషన్ కార్డులు పొందిన కార్డులపై, కోర్టు కేసులు ఉన్నవారికి, ఉద్యోగులు, మీడియా సంస్థలలో పని చేయని, మహిళలకు, మటన్, చికెన్, కళ్ళ అద్దాల షాప్, మెడికల్ షాప్, హాస్పిటల్ ల్యాబ్, టీవీ మెకానిక్, బ్యాంక్ మేనేజర్, బెల్లం, ఇసుక దందా చేసే వారికి, రౌడీ షీటర్ లకు, రేషన్ డీలర్ లకు, కోర్టు కేసులు ఉన్నవారికి, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలలో పని చేసేవారికి, కోర్టులో పనిచేసేవారికి, చెప్పుల షాప్ వారికి అక్రిడేషన్ కార్డులు నిబంధనలకు విరుద్ధంగా జారీ చేశారని ఆరోపించారు. గత మూడు నెలల క్రితం నూతన కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న నేటికి అతి గతి లేదని తెలుపుతూ మహబూబాబాద్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ గా ఉన్న జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి వివిధ మీడియా సంస్థలలో పనిచేస్తూ అర్హులైన ఇంకా అక్రిడేషన్ కార్డు పొందని వారికి పత్రికా ప్రకటన జారీ చేసి నూతన కార్డులు మంజూరు చేయాలని మహబూబాబాద్ వర్కింగ్ జర్నలిస్ట్ లు బాల్నే సుమన్, జంపాల చక్రధర్, ఆకుల రమేష్, ఇండ్ల మహేష్, లావుడ్య మనోహర్, రాము నాయక్, పెనుగొండ రామారావు,తోకల రామచంద్రు,ఎండీ గౌస్, శ్రీధర్, శ్రీను, జంగిలి మధు, దొంత పురుషోత్తం, సాయి తదితరులు కలసి వినతి పత్రం అందజేశారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

వరంగల్ వాయిస్, సుబేదారి: గత 35సంవత్సరాలుగా శాస్త్రీయ ప్రచారం చేస్తున్న జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలనాసక్తిని రేకెత్తించడానికి, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి ఇలాంటి సైన్స్ టాలెంట్ టెస్ట్ లు దోహదపడతాయన్నారు. 8,9,10 తరగతుల విద్యార్థులకు పాఠశాల స్థాయిలో జనవరి 19న, మండల స్థాయిలో జనవరి 27న, జిల్లాస్థాయిలో ఫిబ్రవరి 3న జరిగే పరీక్షల్లో జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనేలా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర "చెకుముకి"టాలెంట్ టెస్ట్ కన్వీనర్ ప్రొఫెసర్ కే.లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, జేవీవీ బాధ్యులు డాక్టర్ రాములు, ఉమామహేశ్వరరావు, కనకాచారి, మురళీమోహన్, విద్యాదేవి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల వితరణ

వరంగల్ వాయిస్, పర్వతగిరి : అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అన్నారం వారి ఆధ్వర్యంలో శ్రీ రామజన్మ భూమి అయోధ్యలో విశేష పూజలందుకున్న పవిత్ర అక్షింతలు సోమవారం గ్రామంలో గడప గడపకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అన్నారం సంయోజక్ చేబెల్లి మహేందర్ యాదవ్ మాట్లాడుతూ రామ భక్తులు ఇంటింటికి అక్షింతలతో పాటు రామమందిరం చిత్రపటం, నివేదన పత్రం హారతి పళ్లెంలో పెట్టి తమ పూజ మందిరంలో ఉంచుకొని అయోధ్య శ్రీరామ జన్మభూమి లోని భవ్యమైన శ్రీ రామ మందిరంలో రాముడి ప్రాణ ప్రతిష్ట జరిగే జనవరి 22వరకు ప్రతిరోజు పూజలు చేయాలని కోరారు. సహ సంయోజక్ గొల్లపెల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ జనవరి 22న అక్షింతలు కుటుంబ సభ్యులంతా తమ శిరస్సుపై పెద్దల చేత చల్లించుకోవాలని, సాయంత్రం ఇంటిముందు 5దీపాలు వెలిగించి శ్రీరాముడి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. పవిత్ర అక్షింతల వితరణ కార్యక్రమంలో ఆలయ పూజారి రామగిరి దామోదర చార్యులు, రామ సేవకులు గొల్లపెల్లి అనిల్, చెలుకలపెల్లి జంపయ్య, రాగి రత్నాకర్, బుర్ర సంతోష్, గొల్లపెల్లి రాకెష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

9న ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో జాబ్ మేళా

వరంగల్ వాయిస్, హనుమకొండ : వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు ఈ నెల 9న మంగళవారం ములుగు రోడ్డు, ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్ వద్ద నున్న జిల్లా ఉపాధి కార్యాలయం, వరంగల్ లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా ఉపాధి అధికారిణి ఎన్.మాధవి తెలిపారు. జేఎస్ఆర్ గ్రూప్ సన్ సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మార్కెటింగ్ మేనేజర్స్ గా పనిచేయుటకు దాదాపు 200ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎస్సెస్సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా పై చదివిన అభ్యర్థులు అర్హులు అని తెలిపారు. ఎంపికైన వారికి జీతం, ఇన్సెంటివ్స్ తో కలుపుకొని రూ. 50,000 వరకు ఇవ్వబడతాయని పేర్కొన్నారు. అభ్యర్థుల వయోపరిమితి 18 నుంచి 40ఏళ్లు కలిగి ఉండాలని, అభ్యర్థులు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయబడతారన్నారు. అర్హత, ఆసక్తి గల వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కార్యాలయం వరంగల్, ప్రభుత్వ బాలుర ఐటీఐ క్యాంపస్ ములుగు రోడ్ లో ఉదయం 11 గంటలకు 9న జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసినదిగా కోరారు. మరిన్ని వివరాలకు 99599 05034/ 3348147645లలో సంప్రదించవచ్చని తెలిపారు.

సంక్రాంతి బరిలో ..

సత్తా చాటేందుందు సిద్ధమువుతున్న కొత్త సినిమాలు..

HAPPY NEW YEAR 2024
A PRASANTH VARMA FILM



సంక్రాంతికి థియేటర్లు అన్నీ కళకళలాడనున్నాయి. చాలారోజుల తర్వాత సీనియర్ హీరోలు అయిన వెంకటేశ్, నాగార్జున.. సంక్రాంతి బరిలో పోటీకి దిగుతున్నారు. ఇక వీరితో సూపర్ స్టార్ మహేశ్ బాబు కూడా యాడ్ అయ్యారు. వీరితో పాటు కంటెంట్‌ను నమ్మి బరిలోకి దిగుతామంటూ యంగ్ టాలెంట్ తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కూడా సిద్ధమయ్యారు. ఇక సంక్రాంతి రేసులో నిలబడిన తెలుగు సినిమాలకే థియేటర్లు దొరకక ఇబ్బందులు పడుతుంటే.. ఒక తమిళ డబ్బింగ్ చిత్రం కూడా పోటీకి సిద్ధమయ్యింది. ముందుగా సంక్రాంతి బరిలో దిగనున్న అన్ని సినిమాల్లో 'గుంటూరు కారం'కే ఎక్కువగా హైప్ క్రియేట్ అయ్యింది. టాలీవుడ్‌లో మహేశ్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌కు ఒక రేంజ్‌లో క్రేజ్ ఉంది. ఇప్పటివరకు వీరి కాంబినేషన్‌లో రెండు సినిమాలు రాగా.. హ్యాట్రిక్ చిత్రంగా తెరకెక్కింది 'గుంటూరు కారం'. జనవరి 12న విడుదల కానున్న ఈ సినిమాలో మహేశ్ బాబుకు జోడీగా శ్రీలీల నటించింది. సెకండ్ హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటించింది. ప్రకాశ్ రాజ్, ఈశ్వరి రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే 'గుంటూరు కారం'కు తమన్ అందించిన మ్యూజిక్.. ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. గుంటూరు కారం'తో పోటీ అయినా పరవాలేదని, తమ కంటెంట్ మీద తమకు నమ్మకంతో ఉందని అదే రోజు విడుదలకు సిద్ధమయ్యారు 'హనుమాన్' మేకర్స్. తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ మూవీ కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల అవ్వనుంది. తెలుగులో మొదటి సూపర్ హీరో సినిమాగా తెరకెక్కిన 'హనుమాన్'.. 'గుంటూరు కారం'కు పోటీగా థియేటర్లను దక్కించుకునే ప్రయత్నంలో ఉంది. ఇప్పటికే విడుదలయిన ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. అమృతా అయ్యర్, వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్.. ఈ మూవీలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జనవరి 12న పోటీలో నలిగిపోకూడదనే ఉద్దేశ్యంతో జనవరి 13న తన సినిమా 'సైంధవ్'ను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు వెంకటేశ్. తన కెరీర్‌లో 75వ చిత్రంగా తెరకెక్కిన 'సైంధవ్'ను 'హిట్' ఫ్రాంచైజ్ ఫేమ్ శైలేష్ కొలను డైరెక్ట్ చేశాడు. ఇప్పటికే విడుదలయిన ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే సినిమాలో సెంటిమెంట్‌తో పాటు వయొలెన్స్, యాక్షన్ కూడా ఉండనుందని అర్థమవుతోంది. ఇక 'సైంధవ్'లో వెంకీ మామకు జోడీగా శ్రద్దా శ్రీనాథ్ నటించగా.. బేబీ సారా కీలక పాత్రలో కనిపించనుంది. ఆండ్రియా, ఆర్య, నవాజుద్దీన్ సిద్ధికీ.. ఇతర కీలక పాత్రలో కనిపించనున్నారు. వెంకటేశ్‌తో పాటు మరో సీనియర్ హీరో నాగార్జున కూడా ఈసారి సంక్రాంతిలో పోటీ ఇవ్వడానికి సిద్ధమయ్యారు. విజయ్ బిన్నీని దర్శకుడిగా పరిచయం చేస్తూ నాగ్ నటించిన చిత్రమే 'నా సామిరంగ'. ఈ మూవీ జనవరి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమయ్యింది. నాగార్జునతో పాటు అల్లరి నరేశ్, రాజ్ తరుణ్‌లు కూడా ఈ మూవీలో నటిస్తున్నారు. అషికా రంగనాథ్ హీరోయిన్‌గా కనిపించనుంది. కీరవాణి అందించిన మ్యూజిక్.. విలేజ్ ఫీల్ ఇస్తుందని విడుదలయిన పాటలు విన్న ప్రేక్షకులు అనుకుంటున్నారు. ఇక జనవరి 12న రెండు తెలుగు చిత్రాలకు పోటీగా ఒక తమిళ చిత్రం కూడా సందడి చేయడానికి సిద్ధమయ్యింది. అదే శివకార్తికేయన్ హీరోగా నటించిన 'అయాలన్'. ఈ మూవీ ఎంతోకాలంగా పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్‌లోనే ఆగిపోయింది. ÷నైల్‌గా రవికుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీ.. జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా ట్రైలర్ విడుదలయ్యి.. ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసింది. వీటితో పాటు ధనుష్ నటించిన 'కెప్టెన్ మిల్లర్' కూడా జనవరి 12న విడుదల అవ్వాల్సి ఉంది. కానీ తెలుగులో భారీ పోటీ ఉండడం వల్ల కేవలం తమిళనాడులో మాత్రమే విడుదల అవుతున్నట్టు సమాచారం





గుంటూరుకారం ప్రీరిలీజ్ వేడుకలు

గత రెండ్రోజులుగా నిరుత్సాహంలో ఉన్న మహేష్ అభిమానులకు 'గుంటూరు కారం'మేకర్స్ శుభవార్త చెప్పారు. ఈ నెల 12న సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రంలో ప్రీ రిలీజ్ వేడుక ఆరో తేదీన హైదరాబాద్‌లో జరగాల్సి ఉంది. కానీ పోలీస్ అనుమతులు, సెక్యూరిటీ కారణాల వల్ల వాయిదా పడింది. మరో రోజు హైదరాబాద్‌లోనే నిర్వహించాలని ప్రయత్నాలు చేశారు. కానీ తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతి దక్కలేదు. దాంతో ఇప్పుడీ భారీ ఈవెంట్ గుంటూరులో చేయాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని నిర్మాత నాగవంశీ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. మంగళవారం గుంటూరు, నంబూరు క్రాస్ రోడ్స్ సమీపంలోని బహిరంగ ప్రాంగణంలో ఈ వేడుక నిర్వహించనున్నారు. రెండ్రోజుల క్రితం జరగాల్సిన ఈవెంట్ పోస్ట్‌పోన కావడంతో నిరుత్సాహపడిన అభిమానుల్లో ఈ వార్తతో ఉత్సహం రెట్టింపు అయింది.

త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి నాయికలు. ప్రకాష్ రాజ్ , జగపతిబాబు, రమ్యకృష్ణ, ఈశ్వరీరావు కీలక పాత్రధారులు. తమన్ సంగీతం అందించారు. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించారు. సోమవారం విడుదలైన ట్రైలర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే!

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా..

సూపరింటెండెంట్ చంద్రశేఖర్ హామీ

ఎంజీఎంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వరంగల్ వాయిస్, ఎంజీఎం : ఉద్యోగులు, సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తానని ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. సోమవారం సూపరింటెండెంట్ చాంబర్ లో ప్రజారోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం (ఐఎన్ టీయూసీ) ఎంజీఎం బ్రాంచ్ ప్రెసిడెంట్ గద్దెల ప్రేమలత అధ్యక్షతన నూతన సంవత్సర సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ కేక్ కట్ చేసి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రశేఖర్ కు పూల బోకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎన్ టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, కొప్పు ప్రసాద్, ప్రేమలత మాట్లాడుతూ ఎంజీఎంలో పేషెంట్లకు వైద్య సేవలు అందించుటలో అహర్నిశలు కృషి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. నర్సింగ్ ఆఫీసర్స్ అందరికి సమానంగా విధులు నిర్వహించుటకు సరైన డ్యూటీ రోస్టర్ వేయుటకు ఆదేశాలు ఇవ్వాలని కోరినారు. అలాగే ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కుడా పరిష్కరించాలని సూపరింటెండెంట్ కు విన్నవించారు. ఈ సందర్భంగా తమ వద్దకు రాతపూర్వకంగా తెచ్చిన ఏ సమస్య నైనా వెంటనే పరిష్కరిస్తానని చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం బ్రాంచ్ ఫార్మసీ సూపర్ వైజర్ ఎంకి పద్మావతి, సునీత ఎంజీఎం ఐఎన్ టీయూసీ యూనియన్ సభ్యులు రాజ్యలక్ష్మి, ప్రీతి, సజని, సుప్రియ, సరళరాణి, సల్మా, శ్యామల, సృజన, ఉదయ్ కృష్ణ పాల్గొన్నారు. తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ ఎంజీఎం బ్రాంచ్ నుంచి రమాదేవి, భిక్షపతి, ఉమాదేవి, జమున, సుచరిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ అయిన వారినీ గుర్తించాలి

వారికీ ఆర్థిక సాయం అందించాలి

ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి

వరంగల్ వాయిస్, కరీమాబాద్ : తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు జీవనం గడిపిన, రిమాండ్ అయిన వారితో పాటు బైండోవర్ అయినవారిని క్షూ పరిగణలోకి తీసుకోవాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల్లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాలు ఖాళీ స్థలంతోపాటు ప్రతి నెల రూ. 25వేల పెన్షన్ ఇస్తామని ప్రకటించగా ఉద్యమకారుల జీవితాలలో వెలుగు నింపినట్లయిందన్నారు. ఈ పథకాన్ని త్వరితగతిన అమలయ్యేలా పోలీస్ డిపార్ట్మెంట్ కు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఉద్యమకారుల వివరాలను వెల్లడించాలని కోరారు. ఈ మేరకు కలెక్టర్ ప్రావీణ్య స్పందిస్తూ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు శంకేసి లింగమూర్తి, దిండిగాల సోమేశ్వర్, నరేష్, మోక్ష మెంతుల యాదగిరి, సోమ మధుకర్, బొమ్మగాని కుమారస్వామి, సురేందర్, గొలనుకొండ ఉపేంద్ర, ముస్కే ప్రమీలాదేవి, పప్పుల మంజుల, కొడిపాక రమాదేవి, ఆవునురి లక్ష్మి, పల్లకొండ యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ వాయిస్, వరంగల్ : ప్రజా వాణి వినతులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదన కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీఓ వాసు చంద్ర, ఆర్డీఓ నర్సంపేట కృష్ణవేణి, డీఆర్ డీఓ సంపత్ రావులతో కలసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణిలో జిల్లాకు సంబంధించిన దరఖాస్తులను ఆన్లైన్ పోర్టల్ ద్వారా సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందన్నారు. అట్టి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి తీసుకున్న చర్యలపై నివేదికను ఆన్లైన్ స్ప్రెడ్ షీట్ లో అప్లోడ్ చేయాలని సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన 58 దరఖాస్తులలో జీడబ్ల్యూఎంసీ 8, భూ సంబంధిత సమస్యలు 13, రెవెన్యూ సమస్యలపై 7, డీఆర్డీవో 3, సివిల్ సప్లై 1, జిల్లా పంచాయతీ అధికారి 1, మిగతావి ఇతర శాఖలకు సంబందించిన దరఖాస్తులు వచ్చాయని, ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు తగు చర్య నిమిత్తం ఎండార్స్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ ఐసీఎస్..

శిక్షణ నిమిత్తం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వచ్చిన నూతన ట్రైనీ ఐసీఎస్ శుభం నాగ్ వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను కలెక్టరేట్ కార్యాలయములో మర్యాదపూర్వకంగా సోమవారం కలుసుకుని పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖేడే ను కూడా ఆయన మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు.

మీడియా పాయింట్లకు ఆర్థిక సాయం

వరంగల్ వాయిస్, హనుమకొండ : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పరిధిలోని కాజీపేట, హసన్ పర్తి మీడియా పాయింట్ లకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు కిషోర్, ప్రధాన కార్యదర్శి బాబుకు ఈ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు కాజీపేట, హసన్ పర్తి మీడియా పాయింట్ ల నిర్వహణ కోసం నెలకు పదివేల ఆర్థిక సాయం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నుంచి ఇస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే మీడియా పాయింట్ లకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లు గోకారపు శ్యాం, అల్లం రాజేష్ వర్మ, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, ఈసీ మెంబర్లు సంజీవ్, దిలీప్, దొమ్మటి శ్రీకాంత్, మంచాల రాజు, కాజీపేట మీడియాపాయింట్ అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్, రవి, హసన్ పర్తి మీడియా పాయింట్ వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కోశాధికారి రవీందర్ లు పాల్గొన్నారు.

కంప్యూటరీకరణ పక్కాగా జరగాలి

వరంగల్, హనుమకొండ కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్



వరంగల్ వాయిస్, వరంగల్/హనుమకొండ : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఎనిమిది రోజుల పాటు ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తుల కంప్యూటరీకరణ కార్యక్రమం పక్కాగా జరగాలని వరంగల్, హనుమకొండ కలెక్టర్లు పి.ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బొల్లికుంట సమీపంలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ ప్రక్రియను సోమవారం కలెక్టర్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకూ నిర్వహించిందన్నారు. జిల్లాలోని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను కంప్యూటరీకరణ ప్రక్రియను చేపట్టినట్లు వెల్లడించారు. ఈ నెల 12వ తేదీ నాటికి దరఖాస్తుల కంప్యూటరీకరణ పూర్తిచేయాలన్నారు. దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. దరఖాస్తుదారులు ఏయే పథకాలకు దరఖాస్తు చేసుకున్నారో ఆ వివరాలన్నీ నమోదు చేయాలని సూచించారు. గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కంప్యూటరీకరణ ప్రక్రియ చేస్తున్న వారితో కలెక్టర్లు మాట్లాడారు.

తల్లిదండ్రులను ఆదరించండి

వయోవృద్ధుల సంరక్షణపై అవగాహన అవసరం

పరకాల సీడీపీఓ భాగ్యలక్ష్మి

వరంగల్ వాయిస్, పరకాల : తల్లిదండ్రులను ఆదరించి అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పరకాల సీడీపీఓ భాగ్యలక్ష్మి అన్నారు. పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ భవనంలో సోమవారం ఎడ్ల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలపి సూచించారు. సమావేశంలో పాల్గొన్న సంస్థ అధ్యక్షులు రేపాల నరసింహ రాములు మాట్లాడుతూ సమాజములో వయోవృద్ధులు కుటుంబ పరంగా, సమాజపరంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. వాటిని అధిగమించి సుఖ జీవనం గడపాలంటే చట్టాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆస్పత్రి, బస్సులు, రైళ్లు, బ్యాంకులు ఇలా ఎక్కడైనా వృద్ధులను గుర్తించి వారిని సముచితంగా గౌరవించాలన్నారు. వయోవృద్ధుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలపై యువకులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అనంతరం పరకాల వయోవృద్ధుల సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రేపాల నరసింహ రాములు, ఉపాధ్యక్షులుగా గుర్రం సదానందం, పొరండ్ల కైలాసం, అలీ మున్నీసా, ప్రధాన కార్యదర్శిగా కోడెపాక సమ్మయ్య, సహాయ కార్యదర్శులుగా బాణాల మొగిలి, జంగేటి సారంగపాణి, కె.మహేందర్ రెడ్డి, కోశాధికారిగా ఎడ్ల సుధాకర్, ప్రచార కార్యదర్శిగా సుంకరి రామన్న, కార్యవర్గ సభ్యులు రాఘవరెడ్డి, ఎం.సంపత్, సాంబయ్య, బి.సారయ్య లను ఎన్నుకున్నారు. సలహాదారులుగా చందుపట్ల జంగారెడ్డి, ఏరుకొండ రామదాసు, భూషి ప్రభాకర్ రెడ్డి, దేవుని చంద్రయ్య, ఎస్.శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com